## క్లుప్తంగా

### వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం



ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న కేశవరెడ్డి

**తాడిపత్రిటౌన్:** వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్రఅధికార ప్రతినిధి గంగులకుంట కేశవరెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఆయన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని కలిసి శాలువాతో సత్కరించారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నిక చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

### అంగన్‌వాడీ చిన్నారులకు భోజనం



పుప్పాల అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం తింటున్న చిన్నారులు

**యాడికి:** మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు అధికారులు గురువారం భోజనం అందించారు. అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెలో ఉండటంతో జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు తిప్పారెడ్డి పల్లె, వీరన్నపల్లె, నిట్టూరు కొత్తపల్లె, రామరాజుపల్లె, పుప్పాల గ్రామాల్లో 28 మంది చిన్నారులకు భోజనం అందించినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి తెలిపారు. ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఏపీఎం చంద్రశేఖర్, ఎంఈఓలు కాశెప్ప, ధనలక్ష్మి, పోలీసులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హుసేనమ్మ పాల్గొన్నారు.

### గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ




రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ

**గుత్తి:** పట్టణంలోని శాఖా గ్రంథాలయాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అన్ని రకాల రికార్డులను పరిశీలించారు. రోజూ గ్రంథాలయానికి ఎంత మంది పాఠకులు వస్తున్నారు, వారికి జర్నల్స్, వార్తా పత్రికలు వంటివి అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాలపై ఆరా తీశారు. గ్రంథాలయం, సౌకర్యాలపై పాఠకులను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయాధికారి రామాంజనేయులు, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

### వార్డుల్లో కమిషనర్ పర్యటన

**గుత్తి:** మున్సిపాలిటీ పరిధిలోని 16, 21వ వార్డుల్లో తాగునీటి పైప్‌లైన్ల లీకేజీ, డ్రైనేజీ వ్యవస్థను గురువారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన తాగునీటి పైప్‌లైన్‌ల లీకేజీలకు మరమ్మతులు చేపట్టాలని వాటర్ వర్క్ సిబ్బందిని ఆదేశించారు. డ్రైనేజీలను రెగ్యులర్‌గా శుభ్రం చేయాలని శానిటరీ వర్కర్లకు సూచించారు. కార్యక్రమంలో డీఈ రఘు, ఏఈ సాయి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య పాల్గొన్నారు.

### ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి:** పట్టణంలోని ఎంఎస్ డిగ్రీ కాలేజీలో గురువారం ప్రిన్సిపాల్ నీలిమా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అన్వర్, షెక్షావలి, జాషువా, రమణ, ఆఫీస్ సూపరింటెండెంట్ బింగి కిరణ్‌బాబు, సత్యనారాయణరెడ్డి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఉత్సాహంగా కబడ్డీ పోటీలు**

సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా బాలికల కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. గుత్తి, పామిడి, గుంతకల్లు మండలాలకు చెందిన 12 జూనియర్, డిగ్రీ కళాశాలల కబడ్డీ జట్లు పాల్గొన్నాయి.

**సపోస్ క్రిస్మస్ వేడుకలపై సమావేశం**

**తాడిపత్రి:** ఈ నెల 19 న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సపోస్ క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై గురువారం పాస్టర్లు, పెద్దలు నందలపాడు ఆర్‌ఎస్ సెయింట్ పీటర్స్ చర్చి కమ్యూనిటీ హాల్‌లో సమావేశం నిర్వహించారు. వైఎం జాన్సన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వేడుకల నిర్వహణపై చర్చించారు.

# 'ఆడుదాం ఆంధ్రా' విజయవంతం చేద్దాం



ఆడుదాం ఆంధ్రా పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

• ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల:** నియోజకవర్గంలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల, నియోజకవర్గ, జిల్లా , రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. విజేతలకు నగదు బహుమతులు అందిస్తామన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలకు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 19,769 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరిలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్‌డీఓ నరసింహారెడ్డి, కోచ్‌లు అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**రిజిస్ట్రేషన్ల గడువు పొడిగింపు**

గార్లదిన్నె: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా పోటీల రిజిస్ట్రేషన్లు గడువు ఈనెల 17 వరకు పొడిగించినట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా పోటీలు శుక్రవారం నుంచి కాకుండా ఈనెల 26 నుంచి ప్రారంభమవుతాయన్నారు. ఆయా గ్రామ సచివాలయాల్లో ఆసక్తి ఉన్న క్రీడాకారులు వెంటనే రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించారు.

# పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్



సంక్షేమ లబ్ధిని ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

• ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

**గుంతకల్లు రూరల్:** ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. జీ.కొట్టాల గ్రామంలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతీరెడ్డి, మాజీ సర్పంచ్ చింబిలి భాస్కర్, వైస్ ఎంపీపీ చింబిలి ప్రభావతితో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు నాలుగున్నరేళ్లలో అందిన లబ్ధిని వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామీలను నెరవేర్చి ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్న జగనన్న సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చారన్నారు. లక్షలమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించి ఘనకీర్తిని సాధించారన్నారు. వలంటీర్ వ్యవస్థను ప్రారంభించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా ఇంటివద్దకే చేరుస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేస్తూ ప్రజల కోసమే శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు ప్రజలు అండగా నిలవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీఓ వెంకటరమణప్ప, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి దశరథరెడ్డి, ఎంపీపీ బీవీ.మాధవి, సీనియర్ నాయకులు మల్లికార్జున శాస్త్రి, మున్సిపల్ మాజీ చైర్మన్ జింకల రామాంజనేయులు, సింగిల్ విండో అధ్యక్షుడు సుంకిరెడ్డి, నాయకులు సోమిరెడ్డి, జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ గోవిందు నాయక్, మండల కన్వీనర్ మోహన్, నాయకులు రమణారెడ్డి, ఈశ్వరరెడ్డి, సతీష్, బండారు గోపాల్, మాజీ ఎంపీటీసీ రంగనాయకులు, వాల్మీకి రామాంజనేయులు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు లేకుండా చూడండి

• ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రి:** నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విద్యుత్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం తన కార్యాలయంలో ఎమ్మెల్యే విద్యుత్ శాఖ ఎస్ఈ సురేంద్ర, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, విరిగిపోయిన స్తంభాల స్థానంలో కొత్త వాటి ఏర్పాటు, నూతనంగా విద్యుత్ లైన్లు లాగడం, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి వాటిని వెంటనే చేపట్టాలని ఆదేశించారు. వీటన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని, ఇకపై ప్రజల నుంచి విద్యుత్‌కు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు రాకుండా చూడాలని కోరారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినా ఇప్పటి వరకు విద్యుత్ లైన్లు లాగలేదని, వాటిని పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా తాడిపత్రిలో విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో డీఈ రాజశేఖర్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

**వాటర్ ప్లాంటు ప్రారంభం**

**తాడిపత్రి అర్బన్:** పట్టణంలోని జయనగర్ కాలనీలో వైఎస్సార్‌సీపీ నేత షరీఫా ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గురువారం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి షరీఫా పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్లాంట్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా షరీఫా ఎమ్మెల్యే పెద్దారెడ్డిని ఘనంగా సన్మానించారు. చింతల వెంకటరమణస్వామి ఆలయ చైర్మన్ వేలూరి మురళీప్రసాద్ రెడ్డి, కొసినేపల్లి నరసింహారెడ్డి, హరినాథ్‌రెడ్డి, మహిళా నేత వసంత మాహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌హెచ్‌జీలకు సహకరించండి

**గుంతకల్లుటౌన్:** స్వయం సహాయక సంఘ సభ్యుల లావాదేవీలు, సీనియారిటీ ప్రకారం విరివిగా రుణాలిచ్చి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పాటునందించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున బ్యాంకర్లను కోరారు. గురువారం కౌన్సిల్‌హాల్‌లో టౌన్‌లెవెల్ బ్యాంకర్ల సమావేశం జరిగింది. వీధి విక్రయాలకు సంబంధించి సీఐజీ సంఘాల ఏర్పాటు, పీఎం స్వనిధి ద్వారా చిరువ్యాపారులకు రుణాలు, డిజిటల్ లావాదేవీలు తదితర అంశాలపై చర్చించారు. రుణాలు సక్రమంగా చెల్లించని వారి చేత రికవరీ చేయించి బ్యాంకర్లకు సహకరిస్తామని కమిషనర్ తెలియజేశారు. బ్యాంక్ లింకేజీ టెక్నికల్ ఎక్స్‌పర్ట్ కాటమయ్య, మెప్మా టీపీఆర్‌ఓ మోహన్, సీఎంఎం భవానీ, సీఓలు, వివిధ ప్రభుత్వరంగ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

### దివ్యాంగులకు బహుమతుల అందజేత

**పుట్లూరు:** మండలకేంద్రంలోని భవిత సెంటర్‌లో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల విజయాల గురించి పిల్లలకు వివరించారు. అనంతరం ఎంఈఓ శ్రీదేవి, ప్రేమ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఓబుళరెడ్డి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ పుష్పావతి, ఐఈఆర్‌పీ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



రామకోటికాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

**పెద్దపప్పూరు :** గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని రామకోటికాలనీలో పర్యటించారు. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముచ్చుకోట అమర్‌నాథరెడ్డి, సచివాలయాల కన్వీనర్ పెద్దిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు హాజీవలి, ఎంపీటీసీ మేకల సరోజ, సర్పంచ్ ఓబుళమ్మ, నాయకులు అశోక్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, సంజీవరెడ్డి, నాగిరెడ్డి , రాంప్రసాద్, లక్ష్మీనారాయణయాదవ్, జూటూరు ఎంపీటీసీ అనీల్‌కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాక్సీడ్రైవర్‌కు ఎమ్మెల్యే ఆర్థికసాయం



ట్యాక్సీ డ్రైవర్ గురుప్రసాద్‌కు ఆర్థికసాయమందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

**గుంతకల్లుటౌన్:** పక్షవాతంతో బాధపడుతున్న తిలక్‌నగర్‌కు చెందిన ట్యాక్సీ డ్రైవర్ గురుప్రసాద్ వైద్యఖర్చులకు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు. గురువారం ఓ కార్యక్రమానికి వెళ్లివస్తున్న ఎమ్మెల్యే సీపీఎం కార్యాలయం పక్కనున్న కార్ పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలించి ట్యాక్సీ డ్రైవర్ల యోగక్షేమాలను ఆరాతీశారు. అనారోగ్యంతో బాధపడుతున్న డ్రైవర్ గురుప్రసాద్ సమస్యలు విన్న ఎమ్మెల్యే వెంటనే రూ.25 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ట్యాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అసోసియేషన్ నాయకులు శేఖర్, పటేకర్, యూసుఫ్, ఎర్రిస్వామి, లింగారెడ్డి, కౌన్సిలర్ లింగన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లికార్జున శాస్త్రీ, గోవింద్‌నాయక్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వైద్యఖర్చులకు ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే**

అనారోగ్యంతో బాధపడుతున్న 60 అడుగుల రోడ్డు ఏరియాకు చెందిన జయమ్మ వైద్యఖర్చులకు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యసేవలు పొందాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైవీఆర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు

**గుంతకల్లుటౌన్:** వాల్మీకిసర్కిల్ నుంచి దోనిముక్కల రోడ్డు వరకు వేయనున్న సీసీ రోడ్డుకు అనుకుని సీసీ డ్రైనేజీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. దీంతో గురువారం కమిషనర్ మల్లికార్జున, ఎంఈ గురప్పయాదవ్, టీపీఎస్ మురళీ క్షేత్రస్థాయి పరిశీలించారు. సీసీ డ్రైనేజీ నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. అంతకుముందు దోనిముక్కల రోడ్డు జగనన్న కాలనీలో పైప్‌లైన్ లీకేజీలను పరిశీలించిన అధికారులు డ్యామేజీ పైప్‌లైన్‌ను తీసివేయించి దాని స్థానంలో కొత్త పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయించారు.

# జగనన్నకు చల్లని దీవెనలందించండి



తాడిపత్రిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

**తాడిపత్రి అర్బన్:** పట్టణంలోని విజయనగర్, వాటర్‌వర్క్ రోడ్డులోని సచివాలయ పరిధిలో గురువారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పేరం స్వర్ణలత, జిల్లా ఉపాధ్యక్షుడు బాబయ్య మాట్లాడుతూ వైఎస్.జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సీఎం వైఎస్.జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు జావిద్‌ఖాద్రీ, వక్ఫ్‌బోర్డు కార్యదర్శి బాబా, వార్డు ఇన్‌చార్జులు అన్వర్, సాయిరాం, విజయ్‌బాస్కర్, ఓబులేసురెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

**గుంతకల్లుటౌన్:** జనరంజక పాలన అందిస్తూ యావత్ దేశానికే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచిన వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని ప్రజలను కోరారు. గురువారం 37వ వార్డు ఇన్‌చార్జ్ పరుశురాముడు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం బయట చైర్‌పర్సన్ భవానీ పార్టీ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. వార్డు పరిధిలోని అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆమె ఆవిష్కరించారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, జగనన్న ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలనే విషయాలపై వివరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



వృద్ధురాలికి కరపత్రాన్ని అందిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రి అర్బన్:** కులమతాలకతీతంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందజేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపిన జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయులు, యువ నాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. గురువారం వారు పట్టణంలోని 1,33వ వార్డుల్లో పర్యటించారు. ఈసందర్భంగా ప్రజల యోగక్షేమాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. సంక్షేమ పథకాలు ఎవరికైనా అందకుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అర్హతే ప్రామాణికంగా పథకాల అందిస్తున్న సీఎం వైఎస్.జగన్‌ను వచ్చే ఎన్నికల్లో గెలిపించుకుందామన్నారు. వీరి వెంట వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దూదేకుల బాబయ్య, విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గంగులకుంట కేశవరెడ్డి, పట్టణాధ్యక్షుడు జావిద్‌ఖాద్రీ, విద్యార్థి విభాగం పట్టణాధ్యక్షుడు మనోజ్, వక్ఫ్‌బోర్డు కార్యదర్శి బాబా, సూర్యప్రభాకర్‌బాబు, సునీల్ తదితరులు ఉన్నారు.

### సౌత్‌జోన్ ఫుట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక



వెంకటేష్

**గుంతకల్లుటౌన్:** ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు తమిళనాడులోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ ఫుట్‌బాల్ పోటీలకు ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీకామ్ ఫైనలియర్ విద్యార్థి సి.వెంకటేష్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య తెలిపారు. గురువారం కళాశాలలో ఫుట్‌బాల్ క్రీడాకారుడు వెంకటేష్‌ను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

### ఏపీఎల్‌లో గుంతకల్లు ఆర్డీటీ జట్టు హవా

**గుంతకల్లు:** అనంత ప్రీమియర్ లీగ్(ఏపీఎల్)లో గుంతకల్లు ఆర్డీటీ జట్టు వరుసగా నాలుగో విజయాన్ని సాధించింది. గురువారం పట్టణంలోని శ్రీ శంకరానంద డిగ్రీ కళాశాల మైదానంలో గుంతకల్లు, బుక్కరాయసముద్రం ఆర్డీటీ జట్లు 25 ఓవర్ల మ్యాచ్‌లో తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన బుక్కరాయసముద్రం జట్టు 14.4 ఓవర్లలో కేవలం 29 పరుగులకే ఆలౌట్ అయింది. గుంతకల్లు ఆర్డీటీ జట్టులోని బౌలర్ నందిని బట్నపాడు 4 వికెట్లు, జాహ్నవి 3 వికెట్లు, కీర్తన, ధరణి, భువనేశ్వరి చెరో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుంతకల్లు ఆర్డీటీ జట్టు ఒక వికెట్ కోల్పోయి కేవలం 3.1 ఓవర్లలో 30 పరుగులు చేసి ఘన విజయం సాధించింది.

# ఇంధనాన్ని పరిరక్షించుకోవాలి



కవిన్ కుమార్‌ను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

**బుక్కరాయసముద్రం:** ఇంధనాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్ (బీసీడీఈ) ప్రతినిధి కవిన్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ బోర్డ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్ (బీసీడీఈ) సహకారంతో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కవిన్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్, పెట్రోల్, డీజిల్‌ను ఆదా చేయాలన్నారు. వాతావరణ మార్పులతో పోరాడడానికి స్థిరమైన శక్తిని ఉపయోగించడంలో భారతదేశం అంకిత భావంతో పని చేస్తోందన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అరవింద్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ, టీపీఓ రంజిత్‌రెడ్డి, ఈఈఈ విభాగం అధిపతి డాక్టర్ మేరీ మాత సెకండియర్ ఈఈఈ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ పనితీరుపై ఎస్ఐకు ప్రశంస



ఎస్పీ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి

**నార్పల:** నార్పల ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి జిల్లా ఎస్పీ అన్బురాజన్ చేతుల మీదుగా గురువారం ప్రశంసాపత్రం అందుకున్నారు. ఇటీవల మండలంలో మహిళ మిస్సింగ్, చోరీల కేసుల్లో ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి ఉత్తమ పనితీరును కనబర్చారు. దీంతో గురువారం జిల్లా కేంద్రంలో ఎస్పీ ఎస్ఐ రాజశేఖరరెడ్డికి ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు.

**యాడికి:** దొంగతనాలు నియంత్రణ, మిస్సింగ్ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన యాడికి పోలీసు భూపతిరాజును గురువారం అనంతపురంలో జిల్లా ఎస్పీ అనురాజన్ ప్రశంసాపత్రాన్ని అందజేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. భూపతి రాజుకు ప్రశంసాపత్రం రావడంతో సీఐ శంకర్‌రెడ్డి ,యాడికి పోలీసులు అతడిని అభినందించారు.

### రూ.5.78 లక్షల ఆదాయం

**తాడిపత్రిటౌన్:** ఆలూరు కోన రంగనాథస్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన వేలం పాటల ద్వారా రూ 5.78 లక్షలు ఆదాయం వచ్చిందని ఈఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆలయ పర్యవేక్షణాధికారి శోభారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

### కేంద్ర పథకాలపై అవగాహన అవసరం

**బుక్కరాయసముద్రం:** కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల స్పెషలాఫీసర్ శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం కొర్రపాడు గ్రామంలో భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలను వివరించారు. ఎంపీడీఓ తేజోత్స్న, ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ లింగానాయక్, ఏఓ శ్యాం సుందర్‌రెడ్డి, సైనికాధికారి చిరంజీవిరెడ్డి, వికసిత్ భారత్ సంకల్ప్ కోఆర్డినేటర్ సాయినాథ్‌రెడ్డి, ఈఓఆర్డీ దామోదరమ్మ పాల్గొన్నారు.

### ట్యాంకర్‌తో నీరు సరఫరా

**తాడిపత్రి టౌన్:** గన్నెవారిపల్లె కాలనీలో మూడు రోజులుగా నీటి సమస్య తల్లెత్తడంతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చొరవతో ట్యాంకర్‌ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. గండికోట నుంచి వచ్చే పైప్‌లైన్ లీకేజీ కావడంతో కాలనీ నీటి సమస్య తలెత్తింది. ఎమ్మెల్యే పెద్దారెడ్డి కాలనీ ప్రజల ఇబ్బందులను గుర్తించి ఎంపీటీసీ రవికుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రదీప్‌రెడ్డి, ప్రణయ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి సహకారంతో కాలనీకి నీరు సరఫరా చేసి సమస్యను పరిష్కరించారు. కాలనీ వాసులు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'**

**గుంతకల్లు రూరల్:** నక్కనదొడ్డి, నక్కనదొడ్డి తండా గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణప్ప తెలిపారు. ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి హాజరవుతారన్నారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు హాజరుకావాలని సూచించారు.

**'విచారించి న్యాయం చేయండి'**

**గుంతకల్లు:** తన తమ్ముడి ఆసీఫ్‌ఉల్లా మరణంపై పోలీసులు విచారణ చేపట్టి న్యాయం చేయాలని రిటైర్డు లోకోపైలెట్ రహంతుల్లా కోరారు. గుంతకల్లులోని సత్యనారాయణపేటలోని ఆయన నివాసంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. బీజాపూర్‌లో ఉంటున్న తన తమ్ముడు ఆసీఫ్‌ఉల్లా ఈనెల 10న బాత్రూంలో కింద పడి మృతి చెందాడని, అతడి భార్య, పిల్లలు చెప్పారన్నారు. ఈమేరకు మృతదేహాన్ని గుంతకల్లుకు తీసుకొచ్చి ఖననం చేశారన్నారు. మృతదేహంపై తీవ్రగాయాలున్నాయన్నారు. బీజాపూర్‌లో తన తమ్ముడి ఇంటి చుట్టు పక్కన ఫోన్‌లో విచారించగా ఆసీఫ్ చనిపోయిన రోజు వారి ఇంటిలో పెద్ద గొడవ జరిగిందని, పెద్ద పెద్ద అరుపులు వినిపించాయని తనతో చెప్పారన్నారు. కొంత కాలంగా ఆసీఫ్, భార్యపిల్లలుతో గొడవలు జరుగుతునే ఉన్నాయన్నారు. ఆసీఫ్‌ఉల్లా మరణంపై విచారణ జరపాలని కోరారు.

## సంక్షిప్త సమాచారం

**అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా**

**సాక్షి బృందం:** తమ సమస్యలు తీర్చాలని కోరుతూ గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని మండల కేంద్రాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, మూడో రోజు గురువారం తహసీల్దార్ కార్యాలయాలు, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టారు. వీరికి సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. పలుచోట్ల అధికారులు అంగన్‌వాడీకేంద్రాల తాళాలు ఇవ్వాలని అంగన్‌వాడీ సిబ్బందిని కోరగా తిరస్కరించారు.

**హిందూ సమ్మేళనం**

పుట్లూరు: శనగలగూడూరులో గురువారం హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. విభాగ కార్యదర్శి కత్తి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మాలను కాపాడుకోవాలని, మతమార్పిడులను అడ్డుకోవాలని సూచించారు. అనంతపురం ధర్మప్రచారక్ ఇన్‌చార్జ్ బూర్గుల సుధాకర్, ఎల్లుట్ల లక్ష్మయ్య, నాగేశ్వరరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

**స్టేట్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ**

బుక్కరాయసముద్రం: వెంకటాపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ దిల్‌కుష్, పీడీ వరలక్ష్మి తెలిపారు. ఇటీవల విజయనగరంలో జరిగిన పోటీల్లో వందన, నఫిత్ కౌసర్ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించారన్నారు.

**ఈ- క్రాప్ నమోదు చేయండి**

**గార్లదిన్నె:** రబీ సీజన్‌కు సంబంధించి రైతులు సాగు చేసిన పంటలకు ఈ-క్రాప్ నమోదు చేయాలని డీఏఓ ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. గురువారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కంది పంటలో పంట కోత ప్రయోగాలు చేయాలన్నారు. అలాగే రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఎరువులు విక్రయాలు చేయాలన్నారు. ఏఓ సోమశేఖర్ పాల్గొన్నారు.